**అడల్ట్స్ ఓన్లీ!**

**A**

# ఇప్పుడు కూడానా!


## కోలపల్లి ఈశ్వ

రవిచంద్రకు ఆత్రంగా ఫ ంది.

‘ఈ రైలు ఎప్పటికొస్తుం ో, ఇంటికెళ్ళేది ఎప్పటికో, ఆ ‘కోరిక’ తీరేది మరె టికో...’ అనుకుంటూ అతడు నిట్టూరుస్తున్నాడు.

రవిచంద్ర భార్య కౌసల్య తన బాబాయ్ కొడుకు పెళ్లంటూ వెళ్లి పదిహేను రోజులయిపోయింది. పెళ్లయి ఆరు నెలలు ాక ముందే, పదిహేను రోజుల విరహం అంటే భరించటం కష్టమే మరి!

అందుకనే ‘ఈరోజు సాయంత్రం కౌసల్య వస్తుందని’ ఉత్తరం అందుకోగానే, రవిచంద్ర ఆఫీసు నుంచి త్వరగా వచ్చేశాడు. పడకగదిని శోభనం గదిలా అలంకరించాడు. పరుపుమీద మడత నలగని దుప్పటి పరిచాడు. మల్లెపూలు దుప్పటి మీద చల్లాడు. మరో నాలుగుమూరల మల్లెలు కౌసల్య కోసమంటూ టీపాయ్ మీద పెట్టి ఉంచాడు.



ఇక కౌసల్యను రిసీవ్ చేసుకుని ఇంటిక ెసుకెళ్లడమే ఆలస్యం. మరెలాంటి అడ్డంకీ లేదు.

రవిచంద్ర ఆలోచనలు ఎక్కడెక్కడిక వెళ్లిపోయాయి. అప్రయత్నంగానే అతడి శరీరం ో కంపనాలు మొదలయ్యాయి.

అతడు ఊహల్లో ఏవేవో దృశ్యాలు ( హించుకుంటూ వుండగానే రైల్వే అనౌన్సర్ కంఠ( అతడిని ఈ లోకంలోకి వచ్చేలా చేసింది.

అనౌన్సర్ ఏం చెప్పిందో పూర్తిగా తె యుకపోయినా, కౌసల్య వస్తున్న రైలు కాసేపట్లో ట్‌ఫాం మీదకు రాబోతుందన్న విషయం మాత్ర( అర్థమైంది.

రవిచంద్రకు టెన్షన్ మరింత పెరిగిపోయింది. అతడు అటే చూడసాగాడు.

దూరంగా మొదట హెడ్‌లైటు వెలుతురు, వెనువెంటనే పెద్దగా కూత వినిపించింది.

మూడు నిమిషాల తర్వాత రైలొచ్చి ప్లా ఫాం మీద ఆగింది.

అదే లాస్ట్‌స్టేజ్. అయినా రిసీవ్ చేసుకునేందుకు వచ్చిన వాళ్లు అటూఇటూ తిరగడం, దిగిన వాళ్లు కూలీల కోసమో, తమ వాళ్ళను వెతుకు లాడడంతోనో జనం హడావుడి కనిపించసాగింది.

రవిచంద్రకు కంపార్ట్‌మెంట్ నంబర్, సీట్ నంబర్ బాగా గుర్తున్నాయి. అతడు కంపార్ట్‌మెంట్ నంబర్ వెతుక్కుంటూ వెళ్లాడు.

కంపార్ట్‌మెంట్ చేరుకున్నాక, కిటికీలో నుంచి తొంగి చూస్తే ఆ సీటు ఖాళీగా కనిపించింది.

రవిచంద్ర ఉలిక్కిపడ్డాడు. కాస్త కంగారుగానే కంపార్ట్‌మెంట్ మొత్తం తేరిపారా చూశాడు.

కౌసల్య రాలేదు.

ఆ ట్రెయిన్‌లో కౌసల్య రాలేదని కన్‌ఫర్మ్ చేసుకునే సరికి అతడికి నీరసం వచ్చేసింది.

అతడు స్కూటర్‌లో ఇంటికి చేరుకున్నాడు.

తలుపుతీసి గదిలోకెళ్ళేసరికి ఎదురుగా మల్లెలతో అలంకరించిన మంచం కనిపించింది.

అతడికి తనమీద తనకే జాలి కలిగింది.

సరస సంగ్రామానికి క్షేత్రంగా మారి కదలిపోవలసిన పడక ఇప్పుడు ఒంటరిజీవిని మోయవలసిన పరిస్థితి ఏర్పడిందని అర్థమై కాబోలు ఉస్సూరుమంటోంది.

తనువు, తనువు కలయిక మధ్య నలిగిపోతూ పారవశ్యంతో పరవశించి పోవలసిన మల్లెలు ఆ అదృష్టం ఈ జీవితానికి తమకికలేదని తెలిసి దిగాలు పడిపోయాయి.

‘అయినా ఈ రైలుకి కౌసల్య ఎందుకు రాలేదు?’ ఆలోచిస్తూనే అతడు డ్రస్ మార్చుకుని బెడ్‌మీద వాలిపోయాడు.

ఏదో కోరుకున్న తనువు ఏమీ దక్కకపోవడంతో నిద్ర పోవడానికి అసలు సహకరించటం లేదు.

అతడు మంచం మీద అటూ ఇటూ దొర్లాడు. కౌసల్య కోసం తెచ్చిన నాలుగు మూరల మల్లెలు ముఖాన పోసుకుని వాసన పీల్చసాగాడు.

ఎప్పటికో తెల్లవారు ఝామున రవిచంద్రకు నిద్రపట్టింది.

★★★

కాలింగ్‌బెల్ చప్పుడు వినిపించటంతోనే బద్ధకంగా వళ్లు విరుచుకుంటూ లేచి, బెడ్‌మీద కూర్చున్నాడు రవి

చంద్ర.

వాల్‌క్లాక్ వైపు చూస్తే సమయం ఆరు గంటలు కావస్తోంది.

అంత ఉదయాన్నే తనింటికి వచ్చేది పాలవాడే.

'కౌసల్య ఊరెళ్ళాక పాలవాడు ప్రతి రోజూ తన నిద్ర చెడగొడుతున్నాడు. అదే కౌసల్య ఉంటే తనకీ బాధ లేదు.' మనసులోనే పాలవాడిని, ఇంకా పుట్టింటి నుంచి రాని కౌసల్యను తిట్టుకుంటూ మంచం దిగాడు రవిచంద్ర.

లుంగీ సర్దుకుంటూ వెళ్లి తలుపుతీశాడు.

**రవిచంద్ర చూపులు అటువైపు మరల్చాడు. నలిగిన దుప్పటి, వాడిన మల్లెలు... కొద్దిగా ఇబ్బందికరంగానే ఉన్నాయి. విషయం తెలియని ఎవరైనా ఆ బెడ్‌కేసి చూస్తే అనిపించేది - ఒక్కటే- ఆ పడకమీద శోభనం జరిగి వుంటుందని!**

ఎదురుగా చూసిన రవిచంద్రకు ఆనందం అవధులు దాటినంత పనైంది. అతడు కౌసల్యను ఎత్తుకుని తక్షణం బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయేవాడేగానీ, మరీ అంత ఆత్రం చూపించడం బాగోదని ఆగాడు.

కౌసల్య సూట్‌కేస్‌తో సహా లోపలికి అడుగుపెడుతూ అడిగింది. "మంచి నిద్రలో వున్నట్టున్నారు. కాలింగ్‌బెల్ చాలాసేపు కొట్టినా మీరు లేవలేదు".

"రాత్రి నిద్రపట్టేసరికి బాగా ఆలస్యమయిందిలే.... అది సరే! రాత్రి ట్రెయిన్‌కి ఎందుకు రాలేదు?" అతడు ప్రశ్నించాడు.

"నాన్నగారి గురించి మీకు తెలియనిదేముంది? ఆఖరి క్షణం వరకూ ఇంకా టైమ్ ఉందిలే అంటారు... బయల్దేరాక దారిలో రిక్షా పంక్చరయింది. మరో రిక్షా పట్టుకుని స్టేషన్ చేరుకునేసరికి రైలు వెళ్లిపోయింది."

కౌసల్య ఒక్కసారిగా మాటలాపడంతో రవిచంద్ర తలతిప్పి ఆమె ముఖంలోకి చూశాడు. ఆమె కనుబొమలు ముడివేసి బెడ్‌రూమ్ వైపే చూస్తోంది.

రవిచంద్ర చూపులు అటువైపు మరల్చాడు. నలిగిన దుప్పటి, వాడిన మల్లెలు... కొద్దిగా ఇబ్బందికరంగానే ఉన్నాయి. విషయం తెలియని ఎవరైనా ఆ బెడ్‌కేసి చూస్తే అనిపించేది - ఒక్కటే- ఆ పడకమీద శోభనం జరిగి వుంటుందని!

అప్పుడే అతడికి కంగారు మొదలయింది ఒకవేళ కొంపదీసి ..

అప్రయత్నంగానే అతడు తలతిప్పి ఆమె ముఖం మీద చూపు నిలిపాడు. ఆమె ముఖం చూడగానే అతడికి అర్థమయిపోయింది.

ఏం చెప్పాలో తోచక నవ్వలేక నవ్వుతూ చెప్పాడు- "రాత్రి ...రాత్రి నువ్వు ట్రెయిన్‌కొస్తావని, ముందుగానే అన్నీ అరేంజ్ చేసి వుంచేసా. కాని నువ్వు రాలేదు..."

"అంతేనా.... లేకపోతే ...?!"

కౌసల్య ముఖంలో ఈసారి అనుమానం మరింత స్పష్టంగా కనిపించింది.

ఇదెక్కడి గొడవరా బాబూ!... ఏదో ఆత్రం కొద్దీ ముందుగా అరేంజ్ చేసుకుంటే జరగాల్సిన కార్యం జరగక పోగా మళ్లీ ఈ అనుమానపు సాధింపులేమిట్రా బాబూ...మనసులోనే అనుకున్నాడు రవిచంద్ర. అతడికి జుట్టు పీక్కోవాలనిపించింది. అయినా అతి కష్టం మీద ఆ ప్రయత్నం ఆపుకుంటూ అన్నాడు "లేకపోతే ఏమిటి?"

"మగాళ్ల పాడుబుద్ధులు ఎలా ఉంటాయో నాకు బాగా తెలుసులేండి... నాకయితే మీ మాటలు అసలు నమ్మాలనిపించటం లేదు"

మిన్నువిరిగి మీద పడినట్టయింది అతడికి.

ఆమె చరచరా బెడ్‌రూమ్‌లోకెళ్లిపోయింది.

అలాంటి మలుపును ఊహించకపోవడంతో... షాక్‌తిన్న రవిచంద్ర, ఆ షాక్ నుంచి కోలుకోలేనట్టు, అక్కడే సోఫాలో కూర్చుండిపోయాడు.

ఆ నిమిషం నుంచే అతడికి నరకం మొదలైంది.

అర నిమిషం తర్వాత బెడ్‌రూమ్‌లో నుంచి వచ్చిన కౌసల్య అతడికేసి తినేసేలా చూస్తూ "ఆ పాపిష్టి బట్టలు నేను ముట్టుకోలేను. మీరే వెళ్ళి ఆ దుప్పటి , దిండుకవర్లను బాత్‌రూమ్‌లో పడేసిరండి"


"ఏయ్ కౌసల్యా!...నువ్వు నన్నేమనుకుంటున్నావ్! నేను చెపుతూనే వున్నాను కదా...నువొస్తావన్న ఆలోచనతోనే..."

# ఐస్‌ఐస్ రోజ్ బేబీ

ప్రచార పోకడలలో వస్తున్న మార్పులకు అద్దం పడుతోందీ ఫొటో. అన్నిటా 'పోటీ' పెరుగుతున్న ఈ రోజులలో రొటీన్‌కు భిన్నంగా ప్రచారం చేయకపోతే ఉత్పత్తులు అమ్మకం అయ్యే అవకాశం లేదు. అందుకే బ్రిటన్‌లో ఒక కంపెనీ ఐస్‌క్రీముల యాడ్ కోసం ఈ ముద్దుగుమ్మ ఒంటిపై ఒక్క నూలుపోగు కూడా లేకుండా గులాబీలపై పడుకుని ఐస్‌క్రీమ్ సేవిస్తూ ఫోజిచ్చింది. బ్రిటన్‌లోని బాలిలో జరిగిన ఈ యాడ్ ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. 'అమెరికన్ బ్యూటీ' సినిమాలో వున్న ఇలాంటి సీన్‌ను అనుకరిస్తూ ఈ యాడ్ తయారుచేశారు.




-రాజా



''...స్టేషన్‌కొచ్చారు. నేను రైల్లో దిగలే అది చూసి తిన్నగా వెళ్ళి ఎవత్తెనో ఇంట్లోకి తెచ్చుకున్నారు. ఇలా నేను బస లో దిగబడతానని తెలియకపోవడంతో నిశ్చింతగా నిద్రపోతున్నారు నేను ర డంతో...''

''ఇంకోమాట మాట్లాడావంటే...'' అ ను తర్జని చూపించాడు.

అతడి కోపం చూసిన ఆమె కొద్దిగా ఁ రుపడింది. ముఖం తిప్పుకుని విస విసా వంటగదిలోకి నడిచింది.

రవిచంద్ర రెండు చేతులూ నెత్తిన పెట్టు న్నాడు.

ఆరోజంతా కౌసల్య అతడితో మాట్లాడ దు.

ఏం చెయ్యాలి?...ఎలా చెయ్యాలి?!

తనువు తహతహ పక్కనపెడితే, ఒకే ఇ ల్లో ఉంటూ కూడా ఒకరితో ఒకరు పలుక్కోకపోవడం చాలా ఇబ్బందిగా ఉంద

అప్పటికీ తను పలకరించబోయాడు, మె పలకలేదు. మాట్లాడించబోతే మూతి తిప్పుకుని అవతలికెళ్ళిపోతుంది.

అనవసరంగా అనుమానం పెంచుకుని ంసారాన్ని నరకంగా మారుస్తున్న ఇల్లాలిని దారికి తీసుకురావడం ఎలా?!

రవిచంద్ర ఆలోచిస్తూనే ఉన్నాడు.

★★★

కాలింగ్‌బెల్ చప్పుడు కావడంతో కౌస తలుపుతీసింది.

రవిచంద్ర లోపలికి అడుగుపెడుతూనే చేతిలోని తుమ్మెద జారిపోయినట్టు వదిలేసాక, ''అయ్యయ్యో! తు మ్మెద పారిపోతోంది...పట్టుకో కౌసల్యా!...పట్టుకో'' అన్నాడు.

కౌసల్యకు మొదట ఏమీ అర్థం కాలే తుమ్మెద ఏమిటి? పట్టుకోవడం ఏమిటి? ఆమె అయోమయంగానే చుట్టూ రిగి చూసింది.

ఓ తుమ్మెద గదంతా తిరుగుతోంది.

ఆమె ఇంకా కన్ఫ్యూజింగ్‌గా చూస్తుం గానే రవిచంద్ర ఆమెకేసి సీరియస్‌గా చూసి- ''తుమ్మెదను పట్టుకోమంటే, ప కోవేంటి?''అనేసి, జేబులో నుంచి చప్పున ఓ ముద్దబంతి పువ్వు బయటకు ాడు. దాన్ని ముందుకు సాచి ఉంచి ''తుమ్మెదా!...రావయ్యా!- రా... ఇది! పువ్వు...నీకు తేనెలు అందించే పువ్వు...'' అన్నాడు. కౌసల్య అతడి చేష్టల వింతగా చూస్తోంది.

రవిచంద్ర మాటలు వినిపించినా, పట్టిం కోనట్టు తుమ్మెద కాసేపు గదిలో తిరిగాక గోడమీద వాలి అక్కడే ఉండిపో ంది. అతడు పరుగున తుమ్మెద దగ్గ రికెళ్లాడు. ''ఓ భ్రమరమా! పువ్వులోని తే ను పొందడమేగా నీ పని... అందుకే తెచ్చాను. పువ్వు...ఇచ్చట వాలు'' అన్నాడ నాటకాల్లోని డైలాగులను గుర్తుకు తెస్తూ.

ఈసారి కౌసల్యకు కాస్త నవ్వొచ్చింద ఆమె నవ్వుతూనే ''మీ పిచ్చిగాని తుమ్మెదకు కోరిక కలిగినప్పుడు పువ్వు వెతుక్కుంటూ వెళుతుంది గానీ, పువ్వును తీసుకొచ్చి 'రా తుమ్మెదా రా' అ టే అది రాదు.''

అతడు తలను మాత్రమే తిప్పాడు. ''భ్రమర పుష్ప న్యాయం తెలిసిన ఓ నా ముద్దుల పెళ్లామా! మరి నీ మొగుడికి కోరిక కలిగితే ఏ వేశ్యా గృహానికో వెళతాడుగానీ, వేశ్యను ఇంటికి తీసుకొస్తాడని ఎలా అనుకున్నావ్? మరీ బరితెగించిన మగాళ్లు మాత్రమే చేసేపని అది. మామూలు మగాళ్ళు అలా చేయలేరు, ఎందుకంటే, ఇరుగు పొరుగు చూస్తే చులకన కావడమే కాకుండా, అక్కడ అతడి ఉనికికే ప్రమాదం ఏర్పడుతుంది కాబట్టి. అర్థమయిందనుకుంటాను''

రవిచంద్ర ఇక అక్కడ ఉండలేదు. పువ్వును కిందపడేసి వడివడిగా బెడ్‌రూమ్‌లోకి వెళ్లిపోయాడు.

కౌసల్య కొద్ది క్షణాలు అక్కడే నిలబడిపోయింది. ఆలోచనలు ఆగాక ఆమె పెదవులు చిన్నగా విచ్చుకున్నాయి. ఆమె వంగి కిందపడి వున్న పువ్వును అందుకుంది. అక్కడి నుంచి కదిలి బెడ్‌రూమ్ వైపు అడుగులేసింది.

గది తలుపు దగ్గర చప్పుడు వినిపించటంతోనే, ప్యాంట్ విప్పి లుంగీ చుట్టుకుంటున్న రవిచంద్ర తలతిప్పి అటు చూశాడు. ఆమె కనిపించటంతోనే చిరుకోపంగా తలతిప్పుకుని తన పనిలో మునిగిపోయాడు.

ఆమె గడపకు భుజం ఆన్చి, ''తుమ్మెదా!...'' అంది.

అతడు తలతిప్పి చూడలేదు.

''...ఎంతో ఆత్రంగా, ఏమాత్రం ఆలస్యం కాకూడదని అన్నీ అరేంజ్ చేసుకున్న ఓ తుమ్మెదా! ఇప్పుడు పుష్పం నీ దగ్గరకే వచ్చి తేనెను జుర్రుకోమంటుంది...మరింక ఆలస్యం ఏందుకు?''

''ఆలస్యం అమృతం విషం అని ఏ విషయంలో అన్నారో తెలియదుగానీ, ఈ విషయంలో ఆత్రం అనర్థదాయకం- అది అనుమానాలకు ఆస్కారం అని తెలిసాక నేను ఆత్రపడదలచుకోలేదు'' అన్నాడు తల తిప్పకుండానే జవాబు చెప్పాడు.

''ఇప్పుడు కూడానా?''

అతడు తలతిప్పి చూసాడు. జారిపోయిన ఆమె పైట చూడగానే అతడి గుండె వేగం పెరిగిపోయింది. అప్పటికి అతడు తనను కంట్రోల్ చేసుకుంటూ, తల తిప్పుకుని ''ఎప్పటికయినా అంతే. ఆత్రపడదలచుకోలేదు నేను'' చెప్పాడు.

మరోసారి వినిపించింది. ''ఇప్పుడు కూడానా?''

అతడీసారి ఓరగా చూసిన, కళ్లు తిప్పుకోవడం కష్టమైంది.

ఆమె వంటిమీద చీర దూరంగా పడివుంది.

అతడు అతి కష్టం మీద తలతిప్పుకుని ''అంతే. నేను జీవితంలో ఆత్రం ప్రదర్శించదలచుకోలేదు'' చెప్పాడు అతను.

ఆమె మరో రెండుసార్లు మాత్రమే ''ఇప్పుడు కూడానా?'' అంది.

రెండోసారి ఆమె నోటి నుంచి ఆ మాట రావడంతోనే ఒక్క అంగలో ఆమెను చేరుకుని అల్లుకుపోతూ ''మరీ ఇలా కనిపించి 'ఇప్పుడు కూడానా' అంటే ఆత్రపడకుండా ఉండడం ఎవడికి సాధ్యం?'' తమకంగా పలికాడు.

ఆమె అతడిని రెండు చేతులతో దగ్గరకు తీసుకుంది. ★

